విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

పిల్లలకు విలువలను బోధించాలి : సీఆర్‌డీపీ అధికారి హరిణి

విశాలాంధ్ర-విజయవాడ: బాల్యమనేది జీవితంలో ఓ అందమైన దశ అని సీఆర్‌డీపీ అధికారి హరిణి అన్నారు. ప్రతి నూతనతరం సరికొత్త అవకాశాలు, కొత్త కలలతో ముందుకు వస్తున్నదని ఆ కలలు సాకారమయ్యేలా చూడాల్సిన బాధ్యత పెద్దలపై ఉన్నదని చెప్పారు. పిల్లలకు సరైన విలువలు బోధించడానికి కృషి చేయాలని, వారిని అనేక కార్యకలాపాలు, చర్చల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. స్థానిక సింగ్‌నగర్‌లోని లండన్ కిడ్స్ ప్రీ స్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరిణి, ఆంధ్రాహాస్పిటల్ వైద్యులు పీఎస్‌వీ మహేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు ఆటలు, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు విజేతలకు హరిణి, మహేశ్, స్కూల్ డైరెక్టర్ కోంద్రు యేసు బహుమతులను అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసులు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ పి.జాషువాతో కలసి ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ పెండింగ్ కేసులపై డివిజన్ల వారీగా డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులకు ఛార్జిషీట్లు పూర్తి చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలన్నారు. ఆయా కేసుల్లో కులధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులకు గల కారణాలను డివిజన్ల వారీగా ఆయన అధికారులతో చర్చించారు. జిల్లాలో ఇప్పటి వరకు మచిలీపట్నం 10, గుడివాడ 13, గన్నవరం 16, అవనిగడ్డ 6, మచిలీపట్నం దిశా పోలీస్‌స్టేషన్‌లో 2 మొత్తం కలిపి 47 కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయన్నారు. అదే విధంగా మచిలీపట్నం 88, గుడివాడ 63, గన్నవరం 36, అవనిగడ్డ 32, మచిలీపట్నం దిశ పోలీస్‌స్టేషన్‌లో 6 మొత్తం కలిపి ఇప్పటి వరకు 225 కేసులు పెండింగ్ ట్రయల్‌లో ఉన్నాయని తెలిపారు. 67 ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసుల్లో మొత్తం 84మంది బాధితులకు రూ.64.05 లక్షల నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. బందరు డివిజన్‌లో 30మంది బాధితులకు రూ.28.45 లక్షలు, గుడివాడ డివిజన్‌లో 23మందికి రూ.13.75 లక్షలు, ఉయ్యూరు డివిజన్‌లో 31మందికి రూ.21.85 లక్షలు నష్టపరిహారం చెల్లించామన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు డివిజన్ల ఆర్డీవోలు ఐ.కిషోర్, పి.పద్మావతి, విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.సరస్వతి, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి దూర్జటి ఫణి, డీఎస్పీలు పాల్గొన్నారు.

రీఓపెన్ కేసులు రాకుండా చూడండి: కలెక్టర్ రంజిత్‌బాషా

స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలని, రీఓపెన్ కేసులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా జిల్లాలో వివిధ శాఖల్లో స్పందన పెండింగ్ అర్జీలలో గడువు దాటినవి, రీఓపెన్ కేసులను శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో రీఓపెన్ కేసులు ఎక్కువగా రెవెన్యూ శాఖలో ఎక్కువగా ఉంటున్నాయన్నారు. రీఓపెన్ అయిన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన విచారణ గురించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని సూచించారు.కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెహ్రూ యువకేంద్రం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం నేషనల్ యంగ్ లీడర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా డిస్ట్రిక్ట్ లెవెల్ నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ముద్రించిన బుక్‌లెట్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బి.సౌమ్య, మౌనిక, రోష్ని తదితరులు స్పందనలో అర్జీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ముడ విసి బి.నారాయణరెడ్డి, ఆర్డీవో ఐ.కిషోర్, డ్వామా పిడి జి.వి.సూర్యనారాయణ, డిఎం అండ్ హెచ్‌వో డా.గీతాబాయి, డిసిహెచ్‌ఎస్ డా.ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలంలో పలు పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తుమ్మలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జోహార్ లాల్ నెహ్రూ జయంతిని జరుపుకున్నారు. బాలల దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మొదటగా హెచ్ ఎం ఉండి. రాణి, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. చిన్నారులు జవహర్ లాల్ నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి ,పూలే ,మహాత్మా గాంధీ, అంబేద్కర్, సరోజినీ నాయుడు, సుభాష్ చంద్రబోస్ వేష దారుణలతో అందరినీ అలరించి ఆకట్టుకున్నారు.

బాలికలకు చట్టాలపై అవగాహన కలిగిఉండలి

విశాలాంధ్ర-గన్నవరం : బాలల దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్థల సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గంగాభవాని పోస్కో, యాంటీ రాగింగ్ యాక్ట్ వంటి వివిధ చట్టాల గురించి వివరించి, అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్‌ల ఉపయగించుకోవాలని సూచించారు. నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ప్రకాష్, ప్రధాన ఉపాధ్యాయురాలు చ్. అనిత, ఉపాద్యాయులు, సిబ్బంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ శ్రీనివాస్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గ్రంథాలయాలలో లభించు విజ్ఞాన దాయక పుస్తకాలను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దారపు శ్రీనివాస్ సోమవారం కోరారు. స్థానిక ద్వితీయ శ్రేణిశాఖా గ్రంథాలయం లో 55వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అంగలూరు శాఖా గ్రంథాలయంలో సర్పంచ్ మేడేపల్లి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్‌బాబు గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు, గ్రంథాలయ అధికారిణి పి.వి.వి.పద్మ నేతృత్వంలో చిన్నారులకు పోటీలను నిర్వహించారు.

ప్రజా కళాకారుడికి కన్నీటి వీడ్కోలు

కమ్యూనిస్టు పార్టీ గొప్ప కళాకారుని కోల్పోయింది
సాంస్కృతిక విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లాలి
ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్

విశాలాంధ్ర-చల్లపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ గొప్ప కళాకారుని కోల్పోయిందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు చంద్రానాయక్ అన్నారు. ఆదివారం మృతి చెందిన ప్రజానాట్యమండలి అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు అద్దాడ దుర్గానాగేశ్వరరావు అంతిమయాత్ర సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రనాయక్ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, ప్రజానాట్యమండలి కళాకారుడిగా తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అద్దాడ దుర్గా నాగేశ్వరావు అని నివాళులర్పించారు. ప్రస్తుత స్వార్థ రాజకీయాల్లో అనేకమంది నాయకులు కొట్టుకుపోతున్న తరుణంలోనూ రాజకీయాల్లో ఎదురీదే పరిస్థితిలో ఉన్న కమ్యూనిస్టు పార్టీకి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. ప్రజా నాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్యం చేయటంలో, ప్రభుత్వాలను ఎండ కట్టడంలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఉంటూ రచయితగా, కళాకారునిగా, ప్రజా నాట్యమండలి నాయకుడిగా విశేష గుర్తింపు పొందారన్నారు. దివిసీమ ప్రాంతంలో ప్రజానాట్యమండలికి పూర్వవైభవం తీసుకు రావాలని పరితపించేవారని, నేటితరం నాయకులు ఆయన కన్న కలలను నెరవేర్చడం ద్వారానే నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో క్రియా శీలకంగా పనిచేసిన అద్దాడ తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసేవారన్నారు. కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రతి ఉద్యమంలోనూ ముందుండి నడిచేవారని, తన చివరి శ్వాసవరకు కమ్యూ నిస్టు పార్టీ నాయకుడిగా తన జీవితాన్ని కొనసాగించి నేటితరం నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. అద్దాడ నాగేశ్వరరావు చివరి దశలో ఉండి కూడా విజయవాడలో జరిగిన సీపీఐ జాతీయ మహాసభలకు చల్లపల్లి మండలం మంగళాపురం నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తలపెట్టిన పాద యాత్రలో పాల్గొనడం అంటే కమ్యూనిస్టు పార్టీపై తమకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. నేటితరం నాయకులు ఆయన ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో పుట్టిన దుర్గా నాగేశ్వరరావు తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వక్కలగడ్డ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికై పరితపించేవారన్నారు. అద్దాడ దుర్గా నాగేశ్వరరావు మృతి కమ్యూనిస్టు పార్టీకి, ప్రజానాట్య మండలికి తీరని లోటు అన్నారు. ప్రజానాట్యమండలి ద్వారా ఎందరో శిష్యులను తయారుచేసి సమాజానికి అందించిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. అద్దాడ దుర్గా నాగేశ్వరరావు భౌతిక కాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి తాతయ్య, వక్కలగడ్డ గ్రామ సర్పంచ్ వల్లూరు ఉమా, సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కోసూరు అప్పారావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రామారావు, సీపీఐ సీనియర్ నాయకులు చంద్ర సుబ్బా రావు, రావి బాబూరావు, మల్లుపెద్ది బోసు, పాలడుగు రత్నబాబులు మల్లుపెద్ది లెనిన్, అల్లూరి బాబూరావు, మల్లుపెద్ది అజయ్‌బాబు, సీపీఎం నాయకులు యద్దనపూడి మధు, శీలం నారాయణరావు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కేసనకుర్తి శరత్ బాబు, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, సిద్ధాబత్తుల వాసు తదితరులు అద్దాడ నాగేశ్వరరావుకు నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అభినందనీయం

విశాలాంధ్ర-గుడివాడ : ఆసుపత్రిలోని చిన్నారులకు 13 రకాల పోషక ఆహారం అందించడం అభినందనీయమని వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో బాలల దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైం రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాస్టర్ వేశపోగు విజయబాబు, వేశపోగు జాక్‌బ్రెంట్‌రాయ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేదరికంలో వున్న చిన్న పిల్లలకి 13 రకాల పోషక విలువగల ఆహార సరుకులు వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ సంఘ సభ్యుల సహకారంతో అందిచారు. జిల్లా వైద్యాధికారిణి ఇందిరాదేవి, వేశపోగు హన్న, లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్యకళాపీఠంలో నూరుశాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కూచిపూడి : సిద్ధేంద్ర యోగి నాట్యకళా పీఠంలో 2020-21, 2021-22 విద్యా సంవత్సరంలో కూచిపూడి నాట్యంలోని సర్టిఫికెట్, డిప్లమో కోర్సుల పరీక్షలలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. ఉత్తీర్ణతా శాతం వివరాలను వైస్ ప్రిన్సిపాల్, ఆ రెండు కోర్సులఅధ్యాపకుడు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ సోమవారం తెలిపారు. సర్టిఫికెట్ కోర్స్ వర్షిత వర్మ, శరణ్య, హాసిని, శ్రీరామ లీల, దేవి యశశ్రీ, ధన్య, మైధిలిలు, డిప్లమో కోర్సులు సుస్మిత, భారతిలు డిస్టింక్షన్ పొందారు, వీరిని అధ్యాపక బృందం అభినందించారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : జెడ్పీ ఓరియంటల్ హైస్కూల్లో భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సోమవారం నిర్వహించారు. హెచ్‌ఎం అన్నే లక్ష్మీకుమారి సహచర ఉపాధ్యాయులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వ్యాసరచన, వక్తృత్వ, పాటలు, ఆటలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కుటుంబం, విద్యార్థుల కుటుంబం పాల్గొన్నాయి.

స్మశానానికి దారేదీ?

విశాలాంధ్ర-పెదపారుపూడి : నాగాపురం శివారులో దళిత గ్రామస్తులకు స్మశానానికి దారే లేక ఇబ్బంది పడుతున్నారు. ఎవరైనా మృతి చెందితే వారిని కడతేర్చటానికి వెళ్లే మార్గంలో పొలంగట్ల మీదగా, పిచ్చి చెట్లు మీదగా, ముల్లకంచెల మీదగా, వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు. కానీ మృతి చెందిన వారిని మట్టి చేయటానికి స్మశానానికి తీసుకెళ్లే మార్గం లేదు అని రాజకీయ నాయకులను గాని, అనేకమంది అధికారుల దృష్టికి గాని, తీసుకెళ్లిన వచ్చి చూసి వెళ్ళుతున్నారే తప్ప మా సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవని ఆ శివారు గ్రామస్తులు కన్నీటిపర్యంత మయ్యారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, ఆ దారి లేకపోతే వేరే స్థలమైన మా గ్రామానికి సంబంధించిన స్మశానం ఏర్పాటు చేస్తారని ఆ గ్రామస్తులు అధికారులను, నాయకులను, ప్రాధేయపడి అడుగుతున్నారు.

విద్యార్థులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన శ్రీశైలం

విశాలాంధ్ర-గన్నవరం : విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు గోగినేని శ్రీశైలం మాస్టారుకు బాలల దినోత్సవ సందర్భంగా ముస్తాబాద జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పూర్వ విద్యార్థులు 1953-59 బ్యాచ్ తరపున వికేఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ మద్దుకూరి విజయకుమార్ మిత్రబృందం సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షత వ్యవహరించిన ముస్తాబాద్ జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం మల్లంపాటి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ గోగినేని శ్రీశైలం సన్మానం ఇక్కడ జరుపుకోవడం అదృష్టమన్నారు. వీకేఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వి స్వర్ణకుమారి మాట్లాడుతూ సమాజంలో గురువుస్థానం చాలా విశిష్టమైనదని, గురువును పూజించడం గౌరవించడం వల్ల మంచి నడవడికలు, సంస్కారం అలవడుతాయని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి శ్రీనివా సరావు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత గోగినేనిదేన న్నారు. ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుల టిఎస్ ఆర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేకత ఉంటుందని, ఆ విశిష్టమైన స్థానాన్ని బాధ్యతతో నిర్వహించిన వ్యక్తి గోగినేని శ్రీశైలం గారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, 1953-59 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కడియాల గోపాలరావు, పాలడుగు జగదీశ్వరరావు, కంచర్ల ఈశ్వరరావు, బొబ్బిలి సముద్రయ్య, మల్లంపల్లి ఘటోత్కచుడు, వల్లూరు వెంకటేశ్వరరావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కె వి రామారావు, యం. లక్ష్మణరావు, హైస్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాయామంతో మధుమేహం దూరం : సాబుజాన్

విశాలాంధ్ర-బంటుమిల్లి : వ్యాయామంతో మదుమేహం దరిచేరదని సెయింట్ జాన్స్ హైస్కూల్ డైరెక్టర్ సాబు జాన్ అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలలదినోత్సవ వేడుకలు, డయాబిటిక్‌డే కార్యక్రమాలను స్థానిక సెయింట్ జాన్స్ హైస్కులు ఆవరణంలో సోమవారం డైరెక్టర్ సాబుజాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశనాయకుల వేషధారణలు అబ్బురపరిచాయి. సాబుజాన్ మాట్లాడుతూ భారతదేశ ప్రగతికి జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఝన్సీ సాబు, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హైవేపై ఆటోను ఢీకొన్న కారు

విశాలాంధ్ర-పమిడిముక్కల: విజయవాడ -మచిలీపట్నం జాతీయ రహదారి పై వేగం వెళ్ళుతున్న కారు కి టైరు పంక్చర్ కావటంతో అదుపుతప్పి ఆటోని ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురు కి అటో డ్రైవర్ కి గాయాలయ్యాయి. సోమవారం ఉయ్యూరు కి చెందిన గుడూరి శివ రామ శర్మ శాయిపురం లో తన పని ముగించుకుని ఎపి 16 ఎఫ్ 8988.కారులో ఉయ్యూరు వైపు వేగంగా నడుపుతూ గురజాడ వద్దకు రాగానే సదరు గ్రామంలో నుంచి ఆటోలో విజయవాడ వైపు వెళ్ళుతున్న ఆటోని ఢీ కొనడంతో ఆటోలో ఉన్న ప్రయాణికులకు ఆటో డ్రైవర్ కి గాయాలు కావడంతో 108 లో ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగ ఆటో పూర్తి గా ధ్వంసమైంది.పమిడిముక్కల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కెన్వీ సత్యనారాయణ తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వక్కలగడ్డలో ఉన్న మూడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, జామెంట్రీ బాక్సు, పెన్నురు పెన్సిళ్ల పంపిణీ చేశారు. పురిటిగడ్డలోని కృష్ణ ప్రియా ఫర్టిలైజర్స్ అధినేత పాలడుగు రత్న బాబు ఆధ్వర్యంలో స్పిక్ అండ్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ సహకారం తొ ఈ కార్యక్రమం నిర్వహించారు. వక్కలగడ్డ గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, పిఏసిఎస్ అధ్యక్షులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి ఏడుకొండలు, మురారి సాయిబాబు, మల్లుపెద్ది లెనిన్, పాలడుగు రత్నబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మ, ఇంకొల్లు పావని పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పి శ్రీలత ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమం కెవికె ప్రాంగణంలో ప్రారంభమైంది. డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ తేనెటీగల పరిశ్రమ ద్వారా మంచి ఉపాధితో పాటు మంచి ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు మచిలీపట్నం, కూచిపూడి, తోటమాల, బంటుమిల్లి, మొవ్వ తదితర గ్రామాలకు చెందిన మహిళలు, గ్రామీణ యువతకు వారం రోజులపాటు తేనెటీగల పెంపకం పై, తేనెటీగల పరిశ్రమలో పాటించవలసిన మెలకువల పై శిక్షణ కార్యక్రమాన్ని సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా. మంజువాణి, డా. యశ్వంత్ కుమార్, డా. వెంకట్ లక్ష్మి, డా. బి నవీన్, గ్రామీణ యువత పాల్గొన్నారు.

పేద వర్గాలకు అండ 'ఎర్రజెండాలు'

విశాలాంధ్ర-కూచిపూడి : సమాజంలో బలహీన వర్గాలు, దళిత వర్గాలు అభ్యున్నతికి పాటుపడేది ఒక్క 'ఎర్రజెండా' నేనని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు తో పాటు పాల్గొన్న వ్యక్తలు వక్కాణించారు. మొవ్వ మండలం పెదపూడి లోని శాంతి కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం రాత్రి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా ద్వితీయ మహాసభలు సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ఆ సంఘ జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు అధ్యక్షత వహించారు. ఈ సభలో ప్రసంగించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మికులపై ప్రదర్శిస్తున్న అనుచిత వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. దళితులు, వ్యవసాయ కార్మికుల పట్ల, కౌలు రైతుల పట్ల ఆ ప్రభుత్వాలు చూపిస్తున్న కపట ప్రేమపై గర్జించారు. కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దగాని సంగీతరావు మాట్లాడుతూ పేద వర్గాలకు భూ పంపిణీలో కోనేరు రంగారావు కమిషన్ చేసిన సిఫార్సును అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు పాగోలు రమేష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మురాలరాజేష్, సంఘ ఉపాధ్యక్షులు ఆర్. రఘు, కౌలు రైతు జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, మహిళా నేతలు రాణి, జ్యోతి ప్రసంగించారు. ఈ సందర్భంగా యద్దనపూడి ఛానల్ దగ్గర నుంచి సభాస్థలి వరకు నినాదాలతో ఎర్రజెండాలు చేత పట్టుకుని నాయకులు కార్మికులు ఊరేగారు.

సమాజశ్రేయస్సుకు విద్యే ప్రదానం

విశాలాంధ్ర-బంటుమిల్లి : సమాజశ్రేయస్సుకు విద్యే ప్రధానమని, విద్య మనిషికి సంస్కారం నేర్పుతుందని జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి పి సీతాపతిరావు అన్నారు. భారత దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలలదినోత్సవ వేడుకలు సోమవారం స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కులు అవరణలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథులుగా కృష్ణాజిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి పి సీతాపతిరావు ,బంటుమిల్లి మండల విద్యశాఖాధికారి కె ఎస్ వి ప్రసాద్ ,బంటుమిల్లి జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ ,వైసిపి మండలపార్టీ అధ్యక్షులు మలిశెట్టి రాజబాబు పాల్గొన్నారు. ముందుగా చాచ నెహ్రూ చిత్రపటానికి పులమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి శాంతికి చిహ్నమైన పావురాలను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటిలలో ప్రతిభను కనబరిచి వారికి ప్రథమ, ద్వితీయ, తృతియ బహుమతులను అందజేశారు. 2021-22 సంవత్సరం పదవ తరగతిలో 586 / 600 మార్కులు సాధించిన విద్యార్థిని కె నీలిమకు రూ.10,116, గోల్డు మెడల్, రెండవ స్థానంలో నిలిచిన పి శైలజకు రూ.5,116, సిల్వర్ మెడల్, 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ముందస్తు జాగ్రత్తలతోనే మధుమేహం కట్టడి : డాక్టర్ రిషిత

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆహారపు అలవాట్లు మార్చుకోవడం, వ్యాయామం, ఒత్తిడి లేకుండా చూసుకోవడం ద్వారానే మధుమేహం రాకుండా కట్టడి చేయవచ్చని డాక్టర్ మండవ రిషిత అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ రిషిత మాట్లాడుతూ మధుమేహంలో టైప్ వన్, టైప్ ఓటు అనే రెండు రకాలు ఉన్నాయని, ఒకటి జన్యు పరంగా, మరొకటి జీవనశైలిని బట్టి వస్తాయన్నారు. అనంతరం డాక్టర్ రిషితను ఘనంగా సత్కరించారు.

ఎక్సరే పరికరాన్ని వినియోగించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మెడికల్ కాలేజ్ అనుబంధ ఆసుపత్రికి వితరణ ఇచ్చిన డిజిటల్ ఎక్సరే పరికరాన్ని వెంటనే అందు బాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పేద రోగులకు మెరుగైన వైద్యం అందించే దిశగా గతంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఖరీదైన పరికరాలు మంజూరు కాగా వాటిని ఆస్పత్రి వర్గాలు మూలకు వేశారన్నారు. అయితే అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డిజిటల్ ఎక్సరే పరికరాన్ని కోల్గేట్ కంపెనీవారు ఆసుపత్రికి వితరణ ఇచ్చినట్లు తెలిపారు. యధావిధిగా పరికరాన్ని ఆసుపత్రి వర్గాలు మూలకు చేర్చారని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అటు ప్రభుత్వ మంజూరులు, ఇటు దాతల వితరణలతో పరికరాలు ఆసుపత్రికి చేరుకుంటున్నాయని తెలిపారు. అయితే యధావిధిగా ఖరీదైన పరికరాలను ఆసుపత్రి వారు మూలకు చేర్చడంతో ప్రజాధనం వృధా అవ్వడమే కాక, ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదని శేకుబోయిన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మెడికల్ కళాశాల అనుబంద ఆసుపత్రిగా రూపాంతరం చెందిన జిల్లా ఆసుపత్రికి వితరణగా ఇచ్చిన డిజిటల్ ఎక్సరే పరికరాన్ని వెంటనే పేద రోగుల కోసం ఆసుపత్రికి అందుబాటులోకి తేవాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించినట్లుగా సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ.సీ పట్టణ అధ్యక్షులు తోట బాబు, వేముల బుజ్జి, చేబోయిన కోటేశ్వరరావు, జన్ను గోవిందు, పుట్టి రాజశేఖర్, బోయిన మురళి, కె.కిరణ్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

గూడులేని పేదలందరికి ఇళ్లు ఇవ్వడం నేరమా..?

విశాలాంధ్ర-గుడివాడ : గూడులేని నిరుపేదలందరికీ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న కాలనీలకు శ్రీకారం చుడితే దాన్ని టిడిపి, జనసేన పార్టీలు తప్పుగా చిత్రీకరించడానికి యత్నిస్తునాయని మచిలీపట్నం వైసీపి పరిశీలకుడు మండలి హనుమంతరావు మండిపడ్డారు. సోమవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనులతో కలిసి మండలి మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తున్నాం. పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన పేదలకు ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. టిడిపి, జనసేనలు నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్మరన్నారు. ఈ సమావేశంలో నాయకులు షేక్ బాజీ పాల్గొన్నారు.

స్రవంతి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ చిల్డ్రన్, ట్యుటోరియల్ అసోషియేషన్ 11, 12, 13 తేదీలలో నిర్వహించిన 10వ బాలోత్సవపోటీలలో 50 విద్యాసంస్థల నుండి రూ.5 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్రవంతి హస్కూల్ విద్యార్థులు క్రీడల విద్యా, సాంస్కృతిక అంశాలలో మంచి ప్రతిభను చాటి బహుమతులు సాధించటమే కాకుండా అకాడమిక్ అంశాలలో ఛాంపియన్ షిప్ మరిన్ని అంశాలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల కొమ్మినేని రామకృష్ణ తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో విజేతలకు ప్రిన్సిపాల్ తో పాటు టీచర్స్, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సంక్షేమ బోర్డుని కాపాడుదాం

విశాలాంధ్ర-తిరువూరు: భవన నిర్మాణ కార్మికులంతా సమిష్టిగా పోరాడి సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్ వలి అన్నారు. మండలంలోని అక్కపాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. సంఘం తిరువూరు మండల అధ్యక్షులు వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ఉమర్ వలి మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు ఇంతవరకు గుర్తింపు కార్డులను ఇవ్వలేదని, అలాగే సంక్షేమ బోర్డులో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ కార్మికుల భార్యకు, కూతురుకి అందించే డెలివరీ బెనిఫిట్స్ ఇవ్వలేదన్నారు. కార్మికుడు మరణిస్తే కుటుంబానికి ఇవ్వాల్సిన మట్టి ఖర్చులు సైతం ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. మెడికల్ బెనిఫిట్స్ ఇవ్వలేదని ఇవన్నీ ప్రభుత్వం ఇచ్చే నవరత్నాల్లో తీసుకోండి అని ఈ ప్రభుత్వం చెబుతుందని కానీ ఎక్కడా కూడా ఈ పథకాల కింద భవన్ నిర్మాణ కార్మికులకు ఇవ్వలేదని అలాగే ఇసుక నూతన పాలసీ అని గ్రామాలలో ఇసుక లేకుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా చేసిందని ఉమర్ వలి విమర్శించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్న జాతీయ మహాసభల ను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సుబ్బారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సహకారభూమి జర్నల్ కో-ఆపరేటీవ్ సొసైటీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : సీనియర్ జర్నలిస్టులు, సహకారవేత్తలు, సహకార సంఘాల సారథ్యంలో "సహకారభూమి జర్నల్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్" కార్యాలయం సోమవారం విజయవాడ శ్యామ్ నగర్లో ప్రారంభమైంది. సొసైటీ ఆశయాలను ప్రతిబింబించే నేమ్ బోర్డును కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, సొసైటీ చీఫ్ ప్రమోటర్ తన్నీరు నాగేశ్వరరావు ప్రారంభించారు. సహకార జెండాను ఏపి కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రమోటర్లయిన నాన్ గెజిటెడ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు విద్యాసాగర్, పీపుల్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఎ. ఎల్లారావు, వి.కె. కంద్రిక పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం. రవీంద్రారెడ్డి, గుణదల ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు కిరంజి, సుధాకర్ రెడ్డి, శ్రీరామ ఫిషర్ మెన్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఇబ్రహీంపట్నం పి.సీ తారామయ్య, రుద్రవరం పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు షేక్ అక్బర్ పాషా, కొమ్మాలపాటి శరత్ చంద్ర జ్యోతిశ్రీ, నెల్లూరి రాంబాబు, సి.హెచ్ .త్రినాథ్, కానూరి కృష్ణ, కో-ఆపరేటివ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, రిటైర్డ్ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: ప్రతి ఒక్కరు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో చైల్డ్ లైన్ సే దోస్తీ వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా ఫోరం చైల్డ్ లైన్ కేర్ అండ్ షేర్ బాలబలికలను కలిశారు. బాలబాలికలు సీపీని సురక్ష బంధన్ కట్టారు. సీపీ మాట్లాడుతూ ఫోరం ఫర్ చైల్డ్ లైన్, అన్ని ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంధ సంస్థల సహాయ సహకారంతో వారం రోజుల పాటు బాలల హక్కులపై ప్రజల్లో అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో పోలీస్శాఖ కూడా తమ వంతు సహకారం అందిస్తుందన్నారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 14 నుంచి 20వతేదీ వరకు నిర్వహిస్తున్న చైల్డ్ లైన్ సే దోస్తీ వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు శ్రీ విశాల్ గున్ని, మేరీ ప్రశాంతి, చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆరవ రమేష్, సెంటర్ కో ఆర్డినేటర్ నాగరాజు, కేర్ అండ్ షేర్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.రత్నం గారు, చైల్డ్ లైన్ సిబ్బంది మరియు కేర్ అండ్ షేర్ బాలబాలికలు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధోశక్తి పెంచుకోవాలి : ఇంజం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పుస్తక పఠనంతోనే ప్రతి ఒక్కరిలో మేధోశక్తి పెరుగుతుందని, పుస్తక పఠనంతోనే పరిపూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని తిరుపతమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ ఇంజం కేశవరావు తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి భారత దేశ ప్రథమ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులంచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మధు, విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాలే నిజమైన నేస్తాలు : డాక్టర్ సుశీలరావు

విశాలాంధ్ర-విజయవాడ : మనిషికి నిజమైన మిత్రులు పుస్తకాలేనని తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీలరావు పేర్కొన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీల రావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమానికి దీటుగా గ్రంథాలయ ఉద్యమం జరిగిందని, అన్ని వర్గాల ప్రజల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిలించటానికి గ్రంథాలయ ఉద్యమం కూడా దోహదం చేసిందని గుర్తు చేశారు. ఎంతోమంది మహనీయులు తమ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగటానికి పుస్తకాలు ఎంతో దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన కళాశాల లైబ్రేరియన్ డాక్టర్.కె.కుసుమకుమారి మాట్లాడుతూ ఈనెల 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. రోజుకొక ఈవెంట్తో విద్యార్థుల్లో పుస్తకపఠనంపై అవగాహన, ఆసక్తి కలిగే విధంగా కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమానికి సహకార సంఘాలు కృషి

విశాలాంధ్ర-తిరువూరు: వ్యవసాభివృద్ధి, రైతాంగ సంక్షేమానికి సహకార సంఘాలు విశేషంగా కృషి చేస్తున్నాయని మండలంలోని లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్ పర్సన్ తాళ్లూరి నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో సోమవారం సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సహకార వారోత్సవాల పతాకాన్ని నవీన్ ఆవిష్కరించారు. లక్ష్మీపురం, మల్లేల, చింతలపాడు, మునుకుళ్ళ రాజుగూడెం, తిరువూరు, ముష్టికుంట్ల, టేకులపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘాల్లో ఈ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సొసైటీ కార్యదర్శులు, సభ్యులు పిఏసిఎస్ చైర్మన్లు రైతులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు : శ్రీవాణి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఇందిరా 60కి పైగా సుఖ ప్రసవాలు చేస్తూ 24 గంటలు అందరికీ అందుబాటులో ఉన్నారు. బాలల దినోత్సవంలో నేటి బాలలే రేపటి పౌరులు అంటూ చంటి పిల్లలకు అవసరమైన సామాగ్రిని మండలఅధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి డాక్టర్ ఇందిరాతో కలసి అందచేశారు.

విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర-వీరులపాడు: చట్టవరం గ్రామ శివారులో కోళ్ల ఫారం నందు అక్రమంగా నిలవ ఉంచిన 53 క్వింటాల రేషన్ బియ్యం నిల్వలను గుర్తించినట్లు విజిలెన్స్ అధికారులు సోమవారం తెలిపారు. పౌరసరఫరాల సంస్థ నుండి రేషన్ షాపులకు వచ్చిన బియ్యం అవే బియ్యం సంచులతో కోళ్ల ఫారంలో గుర్తించారు. పేద ప్రజలకు ఇవ్వవలసిన బియ్యాన్ని రేషన్ షాపులో కాకుండా బయట దొరకటంతో అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గుర్తించిన రేషన్ బియ్యాన్ని రేషన్ షాపు నుంచి తరలించారు, ఎవరు తరలించారో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సిఐ వసంత బాబు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ , ఎఫ్ ఆర్ ఓ పరమేశులు, కానిస్టేబుల్ యాసిన్ పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లింగగుడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం తరుపున వైసీపీ నాయకులు కార్యకర్తలు మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నా లేవా అని అడిగి తెల్సుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బరిగేల భద్రమ్మ, వెంకటరామయ్య. వెంకయ్య వైసీపీ నాయకులు పాల్గొన్నారు..

మారేమండలో గడపడగపకూ కార్యక్రమం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని మారేమండ గ్రామంలో తిరువూరు శాసనసభ్యుడు కె.రక్షణనిధి సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఆయనతోపాటు ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, తహశీల్దారు కె.లక్ష్మి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

రామనాథం మృతి తీరనిలోటు : రామకృష్ణ

విశాలాంధ్ర-వత్సవాయి : గోపినేనిపాలెంలో కామినేని రామనాథం మృతి విషయం తెలుసుకొని గృహానికి వెళ్లి వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి, విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ ఎప్పటికీ వారి కుటుంబానికి అండదండగా ఉంటుందని పార్టీ కొరకు వారు చేసిన సేవలు ఎనలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొఠారి ప్రసాద్, కామినేని కిషోర్, గింజుపల్లి వీరబాబు, కాకాని కోటేశ్వరరావు, కామినేని భాస్కర్రావు, కామినేని భూపాల్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అనుమానాస్పద మృతి-గిరిజనుల ఆందోళన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఒక గిరిజన విద్యార్థి అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించిన ఘటన ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. మండలంలోని కొర్ర తండా గ్రామానికి చెందిన కొర్ర చంటి కుమారుడు నాగ అంకిత్(17) విస్సన్నపేటలోని ఒక ప్రైవేటు విద్యా సంస్థలో పదవ తరగతి చదువుతున్నారు. సోమవారం ఉదయం స్థానిక పుల్రేల రోడ్డులో అతని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారమందించారు. నాలుగురోజులుగా అతను తరగతులకు హాజరు కావటం లేదని విద్యాసంస్థల యాజమాన్యం పోలీసులకు తెలిపారు. అంబేడ్కర్ కూడలిలోని ఒక అపార్ట్మెంట్ పరిసరాల్లో సోమవారం తెల్లవారుజామున సంచరించినట్లు గుర్తించిన పోలీసులు ఆప్రాంతంలో విచారణ చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కొర్రతండా, బాణావతుతండా, పెద్దతండా గ్రామాలకు చెందిన గిరిజనులు విస్సన్నపేట చేరుకుని, ఆందోళన చేశారు. విస్సన్నపేట-తిరువూరు మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. సమాచారం అందుకున్న తిరువూరు సీఐ బీమరాజు, ఎస్ఐల ఆధ్వర్యంలో అక్కడికి చేరుకుని, వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు. కొద్దిసేపటికి ఇక్కడికి చేరుకున్న మైలవరం ఏసీపీ ఎం.రమేష్ పరిస్థితి సమీక్షించి, విచారణ చేపట్టారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరువూరు వైద్యశాలకు తరలించారు.

బాలలను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): బాలలకు చిన్నతనం నుంచి ఉత్తమ విలువలను నేర్పించాలని, తద్వారా ఉన్నత పౌరులుగా ఎదిగి అత్యుత్తమ సమాజ నిర్మాణానికి దోహదపడతారని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ అంకమ్మరావు అన్నారు. రవీంద్రభారతి విద్యా సంస్థల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ, డైరెక్టర్ వీరమాచినేని శాంతి ఆదేశాలతో విజయవాడ మారుతీనగర్లోని రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా , ప్రిన్సిపాల్ వై.అంకమ్మరావు మాట్లాడుతూ బాలలు ఉన్నతంగా ఆలోంచిచేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక, క్రీడాంశాల్లోనూ భాగస్వాములను చేయాలని, దీనివల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని చెప్పారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, క్విజ్, రన్నింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇన్చార్జి నవీన్, ఏవో తనయ, ఉపాధ్యాయులు సుస్మిత, తార తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటలో సూచనలు పాటించాలి : నీలిమ

విశాలాంధ్ర-కంచికచర్ల : గండేపల్లి, వేములపల్లిలో మిర్చి రైతుల పంట పొలాలను ఉద్యానవన శాఖ అధికారి నీలిమ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీలిమ మాట్లాడుతూ మిర్చి పంటపై ఆశించే నల్ల తామర పురుగు మీద రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని, నల్ల తామర పురుగు ఉధృతిని గమనించడానికి తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే నీలిరంగు జిగురు అట్టలను ఎకరానికి 20 నుంచి 25 వరకు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పురుగు ఉధృతిని గమనిస్తూ సంబంధిత ప్రభుత్వ అధికారులు సిఫారసు చేసిన 10000 పి ఎం వేప నూనె లీటర్ నీటికి 1ఎం ఎల్ మోతాదును కలిపి మిర్చి పంటపై పిచికారి చేస్తే పురుగులను అరికట్టవచ్చని ఉద్యానవన శాఖ అధికారి నీలిమ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకులు, గండేపల్లి, వేములపల్లి మిర్చి రైతులు పాల్గొన్నారు.

కేసును నీరు గారుస్తున్నారంటూ ఆందోళన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ఎస్సీవాడకు చెందిన యువకునిపై హత్యాయత్నం జరిగితే, కేసును నీరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంటూ స్థానిక ఎస్సీవాడ వాసులు విస్సన్నపేట పోలీస్స్టేషన్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. స్థానిక ఎస్సీవాడకు చెందిన మేశపాం శరత్బాబు గత సెప్టెంబరు నెలలో నూజివీడురోడ్డులోని నిర్మానుష్య ప్రాంతంలో గాయాలతో పడి ఉన్న విషయాన్ని స్థానికులు గుర్తించారు. 108 వాహనం ద్వారా తొలుత విస్సన్నపేట మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు. కొండపర్వ నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న తనపై కొందరు వ్యక్తులు దారి కాచి, దాడి చేసి, హత్య చేసే ప్రయత్నం చేశారని శరత్బాబు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ఇందుకు భిన్నంగా విస్సన్నపేట పోలీస్స్టేషన్లో రోడ్డుప్రమాదం కారణంగా శరత్బాబు గాయాలపాలైనట్లు పోలీసులు కేసు నమోదు చేసి, సంఘటనలో దోషులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు విమర్శించారు. కేసును తప్పుదోవ పట్టించే యత్నం చేసిన అధికారులపై చర్యలు తీసుకుని, అసలైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై ప్రదర్శనగా వచ్చి పోలీస్స్టేషన్ ముందు రాస్తారోకో చేపట్టారు. మైలవరం ఏసీపీ ఎం.రమేష్బాబు ఆందోళనకారులతో చర్చించి, కేసును పునర్విచారణ చేసి, న్యాయం చేస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

భాష్యంలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): విజయవాడ మాచవరంలోని భాష్యం లిటల్చాంప్స్స్కూల్లో సోమవారం బాలల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బాలబాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేషధారణలో బాలబాలికలు ప్రత్యేక ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ నాగరాణి బాలల దినోత్సవం ప్రముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాజిదా, నీతూ, తనుజా, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేబీఎన్లో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): ఎందరో మహనీయులకు గ్రంథాలయాలు మార్గదర్శకం చేసి ఉన్నతులుగా తీర్చిదిద్దాయని ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా పర్యవేక్షణ అధికారి పీ. రవికుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఆ కళాశాల రీడింగ్ రూమ్లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హజరైన పీ రవికుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలను నేడు యువత విస్మరిస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు అవసరమైన జ్ఞానాన్ని అందించేది కచ్చితంగా గ్రంథాలయాలేనన్నారు. విద్యార్థులు ఎన్ని సాంకేతిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా పుస్తక పఠనానికి ప్రతి రోజూ సమయాన్ని కేటాయిస్తే మంచి ఫలితాలను సాధించగలరన్నారు. నగరంలో ఉన్నత విద్యారంగానికి సామాజిక చైతన్యానికి కేబీఎన్ కళాశాల చక్కని సేవలందిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు సభకు అధ్యత వహించగా, గ్రంథాలయ విభాగాధిపతి వై.శ్రీనివాసురాజు, జూనియర్ కళాశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ టీ.భాగ్యకుమార్, అధ్యాపకులు డాక్టర్ జే.వీ చలపతిరావు, అసిస్టెంట్ లైబ్రరియన్, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

69వ అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో 69వ అఖిల భారత సహకార వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రఘువరెడ్డి, జెండా ఎగురవేశారు. సహకార సంఘ, సహకార ఉద్యోగులకు, రైతులకు సహకార వారోత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జీఎం రంగబాబు, కృష్ణాజిల్లా సహకార బ్యాంకు చీఫ్ మేనేజర్లు, మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS ARBITRATOR VIJAYAWADA
ARBITRATION CLAIM PETITION NO. 9/2022

Between :
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Rep.by its Foreman Cum Sr.Manager K.Srinivasa Rao, I Town Branch, Vijayawada-1 **- Disputant**

And

M.V.SAI KUMAR REDDY - Opponents

Opp. 41- Badugu Sheshagiri Babu, S/o. B. Sobhanachalam, R/o. Flat No. 401, Sa i Enclave, Near Vikas College, Nunna, Vijayawada Rural, Krishna District.

Please take Notice that the above arbitration is filed by the Disputant for recovery of **Rs.4,97,217/-** subsequent interest, costs, etc. stands posted to **25-11-2022** for your appearance in case of your failure to appear before the Hon'ble Court at **10.00 A.M.** on either in person or through Advocate, the matter will be decided Exparty.

By Order of the Court

ADVOCATE FOR DISPUTANT
VIJAYAWADA. (S.RAJENDRA PRASAD)

వాణిజ్య శాఖ అధికారులను అడ్డుకున్న రైల్వే అధికారులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే అధికారులకు వాణిజ్య శాఖ అధికారులు మధ్య సమన్వయ లోపంతో ప్రతి ఏడాది లాగానే సోమవారం కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రతి ఏడాది కొలకత్తా,ఢిల్లీ వంటి ప్రాంతాల నుండి నగరానికి చెందిన వర్తకులు నవంబర్ నుండి జనవరి వరకు రెడీమేడ్,ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసి రైల్వే పార్సెల్ ద్వారా విజయవాడకు తీసుకురావడం జరుగుతుంది. అలాగే ఈ ఏడాది కూడా ఢిల్లీ పరిసర ప్రాంతాల నుండి ఆదివారం అర్ధరాత్రి 8,9 ప్లాట్ఫామ్లపై సరుకు దిగుమతి అయింది. వర్తకులకు తీసుకువెళ్ళుతారు అనుకున్న సమయంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దాడి చేయడం జరిగింది. అయితే ప్లాట్ఫామ్ పైకి వెళ్లడానికి రైల్వే అధికారుల నుండి అనుమతి తీసుకోవలసి ఉన్నా అందుకు విరుద్ధంగా వెళ్లి తనిఖీలు చేయడం జరిగింది దాంతో రైల్వే అధికారులు,వాణిజ్య పనులు శాఖ అధికారులు అడ్డుకుని వెనక్కి వెళ్ళవలసిందిగా సూచించారు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రతి ఏడాది రెడీమేడ్,ఎలక్ట్రానిక్ వస్తువులను ఢిల్లీ,పశ్చిమబెంగాల్ ప్రాంతాల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కడది తీసుకువచ్చి వాటిని అధికధరలకు విక్రయిస్తూ ఉంటారు. అయితే జీఎస్టీ విధానం రావటంతో అధికంగా కట్టవలసి ఉంటుంది. దాంతో వారు అక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్కడే తక్కువ జీఎస్టీ కడుతున్నారు. అయితే వాణిజ్య పనులు అధికారులు మాత్రం అక్కడ రేటు తక్కువ ఇక్కడ రేటు అధికంగా ఉంటుందని ఇక్కడ ధర ప్రకారం జీఎస్టీ చెల్లించాలని వాదిస్తున్నారు. రైల్వే శాఖ మాత్రం పార్సిల్ ద్వారా తమకు 5 శాతం సర్వీస్ టాక్స్ చెల్లిస్తే నిషేధిత వస్తువులు కానివి ఏవైనా రవాణా చేస్తాం అని చెబుతున్నారు అంతేకాకుండా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ రైల్వే పార్సెల్ విభాగాన్ని పొందడంతో వర్తకులు కూడా ప్రైవేటు లీజుదారులతో కలిసి ఈ సరుకులను దిగుమతి చేసుకుంటున్నారు. రైల్వే అధికారులు మాత్రం తమకు సంబంధం లేదని వారికి అనుమానం ఉంటే తమ అనుమతి తీసుకుని తనిఖీలు చేసుకోవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం వర్తకులు మాత్రం తాము ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది అక్కడ రేటు ప్రకారం జీఎస్టీ చెల్లించామని ఇక్కడ రేట్లు ప్రకారం చెల్లించడానికి తమకు గిట్టుబాటు కాదని,ఇప్పటికే తమ వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కరు ఎవరికివారు తమ బాణీలోనే వెళుతూ ఉండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

బాల్యం చిరస్థాయిగా నిలిచిపోతుంది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం చాలా అందమైనదని, జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని విజయవాడ డివిజన్ రైల్వే ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జయ మోహన్ అన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (ఎస్సీఆర్డబ్ల్యూడబ్ల్యూఓ) విజయవాడలోని డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం చాలా అందమైనదని, జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. డాక్టర్ జయ మోహన్ విద్యార్థులు తమకు తాముగా మంచి భవిష్యత్తు నిర్మించుకొవాలని అందుకు తగిన రూపాన్ని కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాలలో దేశం యొక్క అభివృద్ధి మరియు ఐక్యత కోసం పాటుపడాలని సూచించారు. విద్యార్థులకు పాఠశాలలో నీతి, క్రమశిక్షణ మరియు వివేకంతో పాతుకుపోయిన బలమైన ప్రాథమిక పునాది చైతన్యవంతమైన మరియు స్వరమైన దేశానికి మార్గం సుగమం చేస్తుందని ఆమె అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రైల్వే ఆస్పత్రి సీఎంఎస్ డాక్టర్ ఎం.శ్రీలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేలా పిల్లలను ప్రకృతిలో భాగస్వామ్యులుగా చేసి, దానిని అన్వేషించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లల స్క్రీన్ టైమ్పై ట్యాబ్ ఉంచాలని మరియు ఆరోగ్యకరమైన సామాజిక పరస్పర చర్యలు మరియు చర్చలలో వారిని ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు సలహా ఇచ్చారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా డివిజన్ అంతటా గిఫ్ట్ ఎ బుక్" ప్రచారాన్ని ప్రారంభించారు. జాక్ ఎన్ స్కూల్లో చిల్డ్రన్స్ లైబ్రరీని నిర్మించాలనే లక్ష్యంతో ఈ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారం ప్రారంభమైన రోజున డివిజన్ వ్యాప్తంగా వివిధ శాఖల నుంచి 350 పుస్తకాలు సేకరించారు. అంతకుముందు డివిజన్వ్యాప్తంగా రైల్వే ఉద్యోగుల వార్డులకు గత రెండు నెలలుగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన వంటి పలు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన 38 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం.శ్రీ లక్ష్మి,డి శ్రీదేవి శ్రీనవాస్,కార్యదర్శి సురేఖారెడ్డి, ఉపాధ్యాయులు, జాక్ అండ్ జిల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS ARBITRATOR VIJAYAWADA
ARBITRATION CLAIM PETITION NO. 95 / 2022

Between :
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Rep.by its Foreman Cum **Sr. Manager K.Srinivasa Rao, I Town Branch, Vijayawada-1**
- Disputant

And

N.JAYABHADURI @ N. BHADURI
& Others - Opponents

Opp.4: Madem Durga Malleswara Rao
S/o.M.Durga Koteswara Rao alias Durga Rao, D.No.19-14/2-3, Akulavari Street, Mallikarjuna pet, Vijayawada.

Opp.61 Madem Durga Koteswara Rao alias Durga Rao, S/o.M.Gavaraiah, D.No.10-14/2-3, Akulavari Street, Mallikarjunapet, Vijayawada.

Please take Notices that the above arbitration is filed by the Disputant for recovery of **Rs.9,59,737/-** subsequent interest, costs, etc stands posted to **25-11-2022** for your appearance in case of your failure to appear before the Hon'ble Court at **10-00 A.M.** on either in person or through Advocate, the matter will be decided Exparty.

By Order of the Court

ADVOCATE FOR DISPUTANT
VIJAYAWADA. (S. RAJENDRA PRASAD)

BEFORE THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
DISPUTE NO. 87 OF 2022

Between
M/s. Margadarsi Chit Fund (P) Ltd, Miryala guda branch Rep.by its Banch Manager
Mr.Msanjeev Kumar - Disputant.

AND

B. Lakshman & other - Opponents.
To,
Opp. No. 6 Mr.Chapa Balakoteswara Rao S/o. Venkateswara Rao Age:51 years, Occ: Transport Business, R/o H.No.10-182. Hanuman pet, Kanchika Cherla of krishna District

Whereas the above named wanted disputant filed the above dispute for **Rs.27,05,537.00** against All the Oponents for non payment of subscriptions U/s.Chit Funds Act, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Nalgonda in person or through a pleader on **12-12-2022 at 11-00 A.M.**
At District Registrar Office, Municipal Complex, Nalgonda as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time the Case will be disposed off on its merits as exparte.

By order of the Dy.Registrar of Chits /Arbitrator
DY.REGISTRAR OF CHITS/ARBITRATOR
NALGONDA DISTRICT REGISTRAR
OFFICE, MUNCIPAL COMPLEX,
NALGONDA.

దాళ్వాపంటకు నీరు ఇవ్వాలి : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి : పెడన నియోజకవర్గంలోని రైతుల దాళ్వాపంట సాగుకు సాగునీటినందించి ఆదుకోవాలని పెడన నియోజకవర్గ టీడిపి ఇంచార్జి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటరులో రైతులు దాల్వా పంటకు అనుమతివ్వాలని చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 5వ రోజుకు చేరాయి. కాగిత కృష్ణప్రసాద్ కృత్తివేన్ను, బంటుమిల్లి మండలాల రైతుల దీక్షకు మద్దతు తెలిపారు. టీడిపి మండల పార్టీ నాయకులు, జిల్లా రైతుసంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు జనసేన పార్టీ వితరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్థానిక 41 వ.డివిజన్లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ముదాడ్ల అప్పలనాయుడు అప్పమ్మ దంపతుల పూరి గుడిసె అగ్నికి ఆహుతిఅయి నిరాశ్రయులైన వారి నీ బండి రామకృష్ణ సోమవారం పరామర్శించి 15 వేల రూపాయల నగదు 5000 రూపాయల విలువైన నిత్యవసరాల కిట్టును అందచేసి, ఇంటి పై కప్పు కొరకు సిమెంట్ రేకులను కూడా ఇస్తామని, అధైర్య పడవద్దు అని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంవల్ల కట్టుబట్టలతో మిగిలిన వృద్ధ దంపతుల పరిస్థితి దయనీయమైనదని కూలి చేసుకుంటే గాని గడవని పరిస్థితి అని ఆత్మాభిమానంతో కష్టపడి జీవించే వారికి ఇటువంటి ఆపద సమయంలో ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని మానవతావాదులు, స్వచ్ఛంద సంస్థలు, పార్టీలకతీతంగా ఆదుకోవాలని ఆయన తెలిపారు. జనసైనికుల సహకారంతో తమ వంతు సహాయ సహకారాలు అందించామని ప్రభుత్వం తరఫున కూడా బాధితులకు తక్షణ సహాయం అందించి ఈ వృద్ధ దంపతులను ఆదుకోవాలని రామకృష్ణ పలువురును కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, వంపు గడవల చౌదరి డివిజన్ ఇంచార్జు వాళ్లే రామ్ ,కర్రీమహేష్, కొండ మనిబాబు, కరోతి త్రినాథ్, బొంతు రమణ, బాలి రాంబాబు ,లంక సత్తిబాబు, గొర్లేశంకర్, రాజేష్, శివ ,భాస్కర్ ,చక్రి ,మైకేల్, యస్వంత్ ,మణికంఠ, నరసింహా స్థానికులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో ప్రారంభమైన వరి కోతలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వరి కోతలు ప్రారంభం కావడంతో అటు రైతులు, ఇటు కూలీలు బిజీ బిజీగా మారుతున్నారు. వాతావరణంలో అల్పపీడనం సంభవించు ఉన్నట్లు వార్తలు వస్తున్నా తయారైన వరి పైరును కోతకోవడానికి సిద్ధమైనారు. కార్తీక పూర్ణిమ వారం రోజులు గడవడంతో స్థానిక కూలీలకు, దూరప్రాంతాల నుంచి వచ్చిన నిలవ కూలీలకు ఉపాధి మొదలైంది. పలు గ్రామాల్లో ఆది, సోమవారాలలో విత్తనాలు చల్లి కోతలు ప్రారంభించారు. ప్రస్తుతం కోతలను కాంట్రాక్టు పద్ధతిలో కోయిస్తున్నట్లు, ధర పూర్తిగా నిర్ధారణ కాలేదని రైతులు పేర్కొన్నారు.

హమ్మయ్య! రోడ్లమీద గోతులు పూడుస్తున్నారోచ్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ఆర్ అండ్ బి రహదారులపై ప్రాణాంతకం గా మారిన గోతులను ఎట్టకేలకు ఆర్ అండ్ బి సిబ్బంది సరి చేయటంలో నిమగ్నమైనారు. మండల కేంద్రమైన మొవ్వలోని న్యాయస్థానం దగ్గరనుంచి అయ్యంకి అడ్డరోడ్డుకు సమీపంలో ఉన్న భీమనది ఛానల్ వరకు గల భారీ గోతులను ప్రొక్లెయిన్ సహాయంతో సరిచేసి రాకపోకలకు సుగమం చేస్తున్నారు. ఈ రోడ్డుపై తటాకాల మాదిరిగా తయారైన ఈ గోతులను గూర్చి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఊదరగొట్టాయి. దీనితో అధికారులు స్పందించి తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలకు మార్గం ఏర్పాటు చేయడంలో నిమగ్నమైనారు. దీనితో గుడ్డి కంటే మెల్ల నయం అన్న రీతిలో వాహనదారులు ఊపిరి పీల్చుకొంటున్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-అవనిగడ్డ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు అన్నారు స్థానిక ప్రధాన గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం

ద్వారా ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రపంచ మేధావులుగా గుర్తింపు పొందాలని అన్నారు. పోటీ పరీక్షల సిద్ధపడే విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు పలు వేషధారణలతో చేసిన ప్రదర్శన విశేషంగా కట్టుకుంది.అనంతరం చిన్నారులను కడవకొల్లు అభినందించారు.తొలుత జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించగా అనంతరం నెహ్రూ గారి 133వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ,గ్రంథాలయ అధికారి జె.ప్రభుదాస్,పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ తో పాటు పలువురు గ్రంధాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాల బాలికలు శ్రద్ధ గా విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక గాంధిక్షేత్రంలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గాంధిక్షేత్రం కమిటీ, దివిసీమ లలిత కళా సమితి, దివిసీమ బాలనందన సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల ప్రతిభా పాటవ పోటీలను పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి ప్రధానిగా దేశ నిర్మాణంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతియేటా నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, అనంతరం ప్రతిభా పాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. చిత్రలేఖనం పోటీలలో విద్యానికేతన్ పాఠశాలకు చెందిన పి.గీతాశ్రీ మొదటి బహుమతి సాధించగా, వ్యాసరచన పోటీలలో సీనియర్స్ విభాగంలో ప్రగతి విద్యాలయం నుండి బి.భాషిత, జూనియర్స్ విభాగంలో విద్యానికేతన్ నుండి పి.జస్వంతి మొదటి బహుమతి సాధించారు. వక్తృత్వము పోటీలలో సీనియర్స్ విభాగంలో ప్రగతి విద్యాలయం నుండి బచ్చు సాయి శ్రుతి, జూనియర్స్ విభాగంలో ప్రగతి విద్యాలయం నుండి బి.హేమశ్రీ, పాటల పోటీలలో నారాయణ విద్యాసంస్థల నుండి కొండవీటి లాస్యశ్రీ లు బహుమతులు గెలుపొందారు. వీరికి మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా బహుమతులు అందించగా, ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పాలపర్తి శ్యామలానంద, గాంధిక్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, గుడిసేవ విష్ణుప్రసాద్, ఎస్ వి ఎల్ కళాశాల అధిపతి దుట్టా ఉమామహేశ్వరరావు, భోగాది రమణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ వన సమారాధన

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన మాట-మంతి కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలలో చైతన్యం తీసుకుని రావాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ అడపా శ్రీను తెలుగుదేశం పార్టీ తరఫున అవనిగడ్డ మామిడి తోటల్లో ఏర్పాటుచేసిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ స్థానిక నేతలతో నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. అనంతరం తెలుగు మహిళ మాట-మంతి కార్యక్రమ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ మచిలీపట్నం పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, కార్యదర్శి దివి యుగంధరి, బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, తెలుగుదేశం పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, మండవ బాలవర్ధి, మెండు లక్ష్మణరావు ఆరు మండలాల నాయకులు, పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో
స్పందన మానసిక వికాస కేంద్రంలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-గన్నవరం : హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గన్నవరం మండలం దావాజిగూడెంలో స్పందన మానసిక వికాస కేంద్రం నందు బాలల దినోత్సవం జరిగింది.చాచా జవహర్ లాల్ నెహ్రూ గారికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ తరుపున ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సాక్షి దినపత్రిక చిప్ సబ్ ఎడిటర్ బదుగు బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ మన భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చాలా సేవలు చేసారని అలాంటి గొప్పవారు చరిత్ర నేటి బాలలు తెలుసుకోవాలని ఆయన అన్నారు.స్పందన లో దివ్యాంగులకు ఉచితంగా సేవలు చెయ్యడం అంటే అంత సులువైనది కాదని,దీనికి ఎంతో ఓర్పు,నేర్పు,సహనంతో పాటుగా ఆర్థికంగా కూడా అవసరమని ఇలాంటి సంస్థలకు ప్రభుత్వంతో పాటుగా కార్పొరేట్ సంస్థలు సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం పాల్గొని స్పందన బాలలతో గడపడం చాలా ఆనందంగా ఉందని,హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సేవలు మరింత విస్తరించాలని కోటేశ్వరరావు ఆకాంక్షించారు,మనకు స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాల గడిచినప్పటికి చాచా నెహ్రూ పేరు బాలల మదిలో పదిలంగా ఇంకా ఉందంటే అయన పిల్లలను ఎంత ఇష్టపడేవారు అనేది అర్థమవుతుందని వెంకట్ అన్నారు.మన జాతీయ నాయకులు గురించి నేటి బాలలకు తెలియజేయడం అత్యంత అవసరమని వెంకట్ తెలిపారు. అనంతరం స్పందన బాలలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్,బావిశెట్టి ప్రదీప్,బొకినాల విజయ రత్నచారి, రమ్య,జయంతి, ప్రసన్న,రాజేశ్వరి వాసంతి,పూజిత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మేధస్సు పెంచుకోవాలి

విశాలాంధ్ర -చల్లపల్లి : గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు తమ మేదస్సును పెంచుకోవాలని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పేర్కొన్నారు. చల్లపల్లి శాఖ గ్రంథాలయం లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణకుమారి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జీ వి తాతారావు, గ్రంథాలయ అధికారి కే. గణేష్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

పెదపారుపూడిలో...

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆ శాఖ ద్వితీయ శ్రేణి అధికారిణి జే. విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ కొల్లూరు అనూష సోమవారం ఎలమర్రు గ్రేడ్ 2 గ్రంథాలయంలో ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఎలమర్రు శాఖ మేనేజర్ కె. హర్షవర్ధన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ముందుగా పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేనేజర్ మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బహుగా పుస్తక పఠనం చేసి ప్రయోజకులు కావాలని అన్నారు. అలాగే వెంట్రప్రగడ గ్రంథాలయంలో కె. నాగరాజు ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో జక్కా రామచంద్రరావు, సిహెచ్ శ్రీనివాసరావు, వల్లభనేని వెంకటరావు, జి. ఉమా దీప్తి, గ్రామ పెద్దలు, పాఠకులు, బాల,బాలికలు పాల్గొన్నారు.

గుడివాడలో...

షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అభివృద్ధి కమిటి గౌరవాధ్యక్షులు కీర్తికుమార్ జీవావత్ సోమవారం ప్రారంభించారు. తొలుత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరణ్య చిత్రపటాలకు జీవావత్ పూలమల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అక్షర జ్ఞానం కలిగి ఉండాలని, గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో యువత, ప్రజానీకం పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమాదేవి, తెలుగు భాష వికాస సమితి అధ్యక్షులు డి.ఆర్.బి ప్రసాద్, బివి రమణ, డి.ఆనందమోహనబోసు, ఎస్. ప్రసాద్ సిబ్బంది పి.రవిచంద్ర, సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో..

స్థానిక విద్యాలయ ఇంగ్లీషు మీడియం హైస్కూలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవరం విద్యాలయ ఇంగ్లీష్ మీడియం హైస్కూలలో బాలల దినోత్సవం సందర్భంగా డైరెక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ చిన్న పిల్లలంటే చాచా నెహ్రూకి ఎంతో ఇష్టమని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే స్కూల్లో అన్ని రకాల నైపుణ్యాలను నేర్చుకొని చదువులో రాణించి, దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతో బాలల దినోత్సవం జరుపుకుంటున్నామ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూచిపూడిలో...

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమైన అందులో భాగంగా తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని గ్రామ ఉపసర్పంచ్ మండల రామ్మోహన్ రావు ఎగురవేసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు, కార్యదర్శి కుందేటినాగేశ్వరరావు, కోశాధికారి మండవనీలవేణి, సభ్యులు కర్రాశ్యామ్, గ్రంథాలయ అధికారిణి తూములూరి కృష్ణకుమారి, పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, సంకుల గోపి, మండవ పిచ్చేశ్వరరావు, మండవ కృష్ణారావు, తుమ్మల సాంబశివరావు పంచాయతీ పాలకమండలి సభ్యుడు ఈడే నాగబాబు తదితరులు పాల్గొని గ్రంథాలయ ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల ఒకటి నుంచి మూడో తరగతి పిల్లలు జాతీయ నాయకుల వేషధారణతో పలువురిని ఆకట్టుకున్నారు

ఘంటశాలలో...

మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి ఎం. సుబ్బారావు ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కైతేపల్లి దాస్ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు జవహర్ లాల్ నెహ్రూ బాల్యం విద్యాభ్యాసం అని అంశంపై వ్యాసరచన నిర్వహించడం జరిగినది. ఘంటసాలలో.... మండల కేంద్రమైన ఘంటసాల శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ 55 వ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘంటసాల సర్పంచ్ బాణావతి వెంకటేశ్వరమ్మ జండా వందనం చేసి ప్రారంభించారు ఘనంగా విద్యార్థులకు పండిట్ నెహ్రూ బాల్యంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

మనిషి జీవితంలో పుస్తకాలు గొప్ప మార్పు తీసుకువస్తాయి పలువురు వక్తలు పేర్కొన్నారు.సోమవారం మండలంలోని గ్రంథాలయాల్లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయా గ్రామ సర్పంచ్ లు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చదువులపై అవగాహన అవరమని అన్నారు. పుస్తకాలు సమాజంలో ఎన్నో మార్పులకు దోహదం చేశాయి. ఈ సందర్భంగా 16వ తేదీన వ్యాసరచన పోటీలు కి సీనియర్స్ కి దిశ చట్టం పై జూనియర్స్ కి నెహ్రూ జీవిత చరిత్ర 17 న డ్రాయింగ్,18న క్విజ్ పోటీలు 19న ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని విజేతలైన వారికి బహుమతులు అందజేస్తార ని గ్రంథాలయ పాలకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పమిడిముక్కల సర్పంచ్ యం.సునీత, కపిలేశ్వరపురం సర్పంచ్ బి.నాగమణి,అగినపర్రు సర్పంచ్ కోట మణిరాజు లు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జాతీయోద్యమంలో పాల్గొని రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా పని చేశారు అని, స్వాతంత్రానంతరము దేశానికి తొలి ప్రధాని అయ్యారు. చిన్న పిల్లలంటే అమితంగా ఇష్టపడే నెహ్రూ వారికి చాచా నెహ్రూ గా మారిపోయారు అని అన్నారు, ఆయన పుట్టిన రోజు నవంబరు 14న బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నాం అని అన్నారు.సుదీర్ఘకాలం పాటు స్వతంత్ర భారత్‌కు ప్రధానిగా నెహ్రూ పనిచేశారని తెలిపారు,నెహ్రూ ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అంటూ కొనియాడారు,శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్‌ను అగ్రస్థానానికి చేర్చాలన్న ఆయన అభిలాష ఆచరణీయం అని, జాతీయభద్రత, విదేశాంగ విధానంలో నెహ్రూ ముద్ర మరచిపోలేనిది అని అన్నారు. అలాగే జిల్లా పరిషత్ జడ్ పి హెచ్ పాఠశాల లో కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. కె. జలజ. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాల్లుల్లు అర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి. మార్కాపూండి. గాంధి.సర్పంచ్. వేల్పుల. పద్మ కుమారి.మాజీ ఎంపిపి. గుడపాటి. శ్రీనివాసరరావు. వైసీపీ నాయకులు ఊ ట్ల. నాగేశ్వరరావు. వేల్పుల. రవికుమార్. బత్తుల. రామారావు. చేని. కుమారి.డే రంగుల. శ్రీను.బోశెట్టి.బ్రాహ్మం. ఎస్ ఐ. హరి ప్రసాద్. ఉపాధ్యాయులు వేగినేటి. రమణ. అపారావు. చాట్ల. నిరంజన్. రాము. పద్మ. బి. సుభారావు. జె. గోపాలరావు.తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో...

మన దేశ మాజీ ప్రధానమంత్రి(దివంగత) జవహర్లాల్ నెహ్రూ మన అందరికీ ఆదర్శప్రాయుడని గంపలగూడెం మండల ఎంపీపీ గోగులముడి శ్రీ లక్ష్మీ అన్నారు. సోమవారం నాడు 55వ జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పెనుగలను గ్రంథాలయంలో ఎంపీపీ శ్రీలక్ష్మి జాతీయ అతాకావిష్కరణ గావించారు. అనంతరం జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నెహ్రూ ప్రాముఖ్యత, గ్రంథాలయాల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే గంపలగూడెం గ్రంథాలయంలో గ్రామ సర్పంచ్ కోట పుల్లమ్మ జెండా ఆవిష్కరించి గ్రంథాలయ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పలువురు గ్రామాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

మన దేశ ఔన్నత్యాన్ని, గొప్పతన్నాన్ని రాబోయే రోజులలో ప్రపంచ దేశాల ముందు చాటి చెప్పాల్సిన భాద్యత నేటి చిన్నారులదేనని, దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమతమ పనుల పట్ల నిష్ణాతులు అవ్వాలని , కష్టపడి చదివి నవ సమాజంలో శాంతి సుధలు కురిపించి మంచి భవిష్యత్తుని నిర్మించాలని విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి అన్నారు . భారత దేశం గర్వించదగ్గ వ్యక్తి , మన ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నవంబరు 14, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా బాలబాలికలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు . పిల్లలందరూ వివిధ దేశ నాయకుల వేషధారణలతో పాటు తెలుగు అమ్మాయిలు , పల్లె పడుచు , తెలుగు కవుల వేషధారణలు వేసి అలరించారు. ఈ ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో చక్కగా అలంకరించుకున్న బాలబాలికలకు ప్రధమ , ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వ్యాసరచన , వక్తృత్వ , డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పుస్తకాలతో విజ్ఞానం : జాన్నిసా

55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక గ్రేడ్ -1 శాఖా గ్రంథాలయం నందు సోమవారం జగ్గయ్యపేట మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ షేక్. హఫీ జాన్నిసా జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకం విలువ గురించి కందుకూరి వీరేశలింగం పంతులు చిరిగిన చొక్కా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని సూచించారని వివరించారు.సభకు అధ్యక్షత వహించిన కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అన్న పెద్దల సాక్షిగా విజ్ఞానం పుస్తకాలలో దాగి ఉంటుందని వివరించారు. రిటైర్డ్ ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్ మేనేజర్ కె.బాల గంగధర్ తిలక్ మాట్లాడుతూ విజ్ఞానం ప్రతి వ్యక్తి పెంచుకోవాలని,ఆ విజ్ఞానం గ్రంథాలయంలో పుష్కలంగా లభిస్తుందని వివరించారు.వారోత్సవాల కార్యక్రమాలను గ్రంథాలయ అధికారిణి ఆలేటి ప్రభ వివరించారు.ఈకార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ ప్రభాకరరావు, శ్యామల,రమేష్ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కంచికచర్లలో...

నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు సోమవారం మండలం లోని పలు పాఠశాలలలో ఘనంగా జరిగాయి. కంచికచర్ల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాఖమూరి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవను కొనియాడారు. ప్రతి విద్యార్థి నెహ్రూలా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కంచికచర్ల వరుణ్ మోటార్స్ మారుతీ కార్ల షోరూం సేల్స్ మానేజర్ డి. రాంబాబు పాల్గొని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ఐదు వేల రూపాయల విలువ గల బహుమతులు అందించారు. కార్యక్రమంలో విద్యార్థుల దేశభక్తుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు దేశభక్తి పాటలకు, జానపద పాటలకు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ. సునీల, దారం ప్రసాద్, పుల్లారావు, బాబూరావు, పలువురు ఉపాధ్యాయులు, వరుణ్ మోటార్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని గండేపల్లి గ్రామంలో శ్రీ గండేపల్లి రాఘవరాయ మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సోమవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకి ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రామకృష్ణ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించాలని, పనులుకు వెళుతున్న వారిని స్కూల్ లో చేర్పించడానికి తమ వంతు సహాయం చేయడమే కాకుండా తమకు తెలియపరచాలని,18 సంవత్సరాలు లోపు బాల బాలికలు పనులకు వెలుతున్నట్లయితే వారు బాల కార్మికుల క్రిందకు వస్తారని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు చిత్రలేఖమును పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు.

ఉత్సాహంగా....ఉల్లాసంగా..

విశాలాంధ్ర-విజయవాడ : కొండపల్లి ఖిల్లా సోమవారం ప్రజాప్రతినిధులతో కళకళలాడింది. కార్తీక మాసాన్ని పుస్కరించుకుని ప్రజాప్రతినిధులు కొండపల్లి ఖిల్లాపై ఏర్పాటు చేసిన వేడుకను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన హెూం మంత్రి తానేటి వనిత,లక్ష్మి పార్వతి, పర్యాటక శాఖ మంత్రి రోజా, సాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, కల్పలతా రెడ్డి, మేయర్ రాయన భాగ్య లక్ష్మి, వాసిరెడ్డి పద్మ, కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ తదితరులు. ఈ కార్యక్రమంలో నిత్యం పని ఒత్తిడిలో ఉండే ప్రజాప్రతినిధులు ఉల్లాసంగా గడిపారు.

జగనన్న కాలనీలు పరిశీలించిన జనసైనికులు

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని రంగాపురం, చెన్నారావు పాలెం గ్రామాలలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన జగనన్న కాలనీలలో సోమవారం జనసేన కార్యకర్తలు నిరసన చేపట్టారు. 'జగనన్న ఇళ్లు పేదలందరికి కన్నీళ్లు' నినాదంతో ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జనాసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూజారి రాజేష్ మాట్లాడుతూ పేదలందరికీ పక్క గృహాలు నిర్మిస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని,ఇంటి నిర్మాణం చేపట్టకపోతే ఇచ్చిన స్థలం వెనక్కి తీసుకుంటామని వచ్చిన ఒత్తిడి మేరకు అరకొర ఇళ్ల నిర్మాణాలు జరిగాయని, లబ్ధిదారులు పూర్తిగా అప్పుల పాలయ్యారని అన్నారు. పిచ్చి మొక్కలు పెరిగి చేసిన నిర్మాణాలు కూడా శిథిలావస్థలోకి వెళ్ళిపోతున్నాయని భవన నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 ఏమాత్రం సరిపోవని ఇల్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వం తన మాట నిలుపుకోవాలని ఆయన అన్నారు. జగనన్న కాలనీ లేఅవుట్ నివాసయోగ్యంగా లేవని అందుకే లబ్ధిదారులు 90 శాతం ఇంటి నిర్మాణాలు చేపట్ట లేకపోయారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బేతపూడి జయరాజు, నందిగామ పట్టణ పార్టీ అధ్యక్షుడు తాటి శివకృష్ణ,నిమ్మల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన అవసరం

అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రఖ్యాత దయాబెటాలజిస్ట్ డాక్టర్ జి. శ్రీదేవి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డయాబెటిస్ గురించి సంపూర్ణమైన అవగాహన కలిగివుండి, అప్రమత్తంగా వ్యవహరిస్తే డయాబెటిస్ సంబంధిత దుష్ప్రభావాల బారినపడకుండా ఉండొచ్చని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రఖ్యాత దయాబెటాలజిస్ట్ డాక్టర్ జి. శ్రీదేవి అన్నారు. వైద్య చికిత్సలు తీసుకుంటూ, యోగా తదితర శారీరక వ్యాయమ పద్ధతుల ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని ఆమె తెలిపారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా, అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు, యోగా శిక్షకులు, యోగా సాధకులు పాల్గొని యోగాసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. మధుమేహ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగివుండటం ద్వారా భవిష్యత్తులోనూ డయాబెటిస్ నుంచి రక్షణ పొందవచ్చని చెప్పారు. రూ. 999లతో అను డయాబెటిస్ క్లబ్ సభ్యత్వం పొందడం ద్వారా రూ. ఐదు వేల విలువైన వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అను హాస్పిటల్స్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి. ప్రవీణ్ నాయుడు, దయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ దుగ్గిరాల పూజిత, డాక్టర్ రిజ్వాన్, పెద్దసంఖ్యలో యోగా అభ్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మ్యాగీతో తయారుచేయబడిన కెఎఫ్సీ పాప్ కార్న్ బౌల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కెఎఫ్సీ ఇండియా సరికొత్తగా మ్యాగీతో తయారుచేయబడిన పాప్ కార్న్ బౌల్ ను తీసుకొచ్చింది. ఇందుకోసం మ్యాగీతో కెఎఫ్సీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో మ్యాగీ నూడుల్స్, పాప్ కార్న్ చికెన్ తో కలిపి బౌల్ లో వేడివేడిగా అందుబాటులోకి వస్తోంది. సరికొత్త కెఎఫ్సీ మ్యాగీ పాప్ కార్న్ బౌల్ కస్టమర్లకు మంచి రుచిని అందిస్తుందని కెఎఫ్సీ ఇండియా జనరల్ మేనేజర్ మోక్ష్ అన్నారు. ఆకలవుతోందా..? ఐతే కెఎఫ్సీ తీసుకుందాం.. అనే నినాదాన్ని ఈ ఒప్పందం మరింత మద్దతునిస్తుందని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్ ఈ-ప్రిక్స్‌కు 100రోజులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచంలో సుప్రసిద్ధ ఎనర్జీ ట్రాన్సిషన్, డీకార్బనైజేషన్ పరిష్కారాల ప్రదాత గ్రీన్‌కో యాక్సలరేట్ చేస్తున్న ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ-వరల్డ్ చాంఫియన్‌షిప్ భారతదేశంలో త్వరలోనే ప్రారంభంకానుంది. ఈ పోటీలకు ఆతిథ్య నగరంగా హైదరాబాద్ వ్యవహరిస్తోంది. అభిమానుల నడుమ ఈ పోటీలకు మరింతగా ఆసక్తిని కలిగించేందుకు 2023 ఏస్ హైదరాబాద్ ఈ-ప్రిక్స్ 100 రోజుల కౌంట్‌డౌన్‌ను 11 ఫిబ్రవరి 2023 వరకూ నిర్వహించబోతుంది. దీనికి సంబంధించిన ఫార్ములా ఈ-షో కార్ ప్రివ్యూ న్యూఢిల్లీలో జరిగింది. వరల్డ్ చాంఫియన్‌షిప్‌కు ఇండియా ఆతిథ్యమివ్వడం ఇది తొలిసారి కాగా 2026వ సంవత్సరం వరకూ ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ కౌంట్‌డౌన్ కార్యక్రమం పెట్రోలియం, సహజవాయు శాఖ మంత్రి హర్దీప్ పురి, నీతి ఆయోగ్ పూర్వ సీఈఓ అమితాబ్ కాంత్, ఫార్ములా ఈ చీఫ్ చాంఫియన్‌షిప్ ఆఫీసర్, కో-ఫౌండర్ అల్బెర్టో లోంగో, ఏస్ నెక్స్ట్ జెన్ ఫౌండర్, సీఈఓ అండ్ ఎండీ గ్రీన్‌కో గ్రూప్, ఏస్ నెక్స్ట్ జెన్ ఫౌండర్ అనిల్ కుమార్ చలమలశెట్టి, తెలంగాణా ఎంఏయుడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్ పాల్గొన్నారు.

పుస్తకానికి ఆదరణ తగ్గలేదు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిజిటల్ పరంగా వేగవంతమైన మార్పులు వచ్చినప్పటికీ పుస్తకానికి ఆదరణ తగ్గలేదని ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాలు దోహదం చేస్తాయన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఉపాధ్యక్షురాలు జి.లక్ష్మీ మాట్లాడుతూ ప్రతిఏటా విజయవాడ పుస్తక మహోత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. జాతీయ పుస్తక వారోత్సవాల పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ బుక్‌ఫెస్టివల్ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, వెంకట నారాయణ పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా ఆఫర్డ్ ప్లాన్‌తో కామినేని హాస్పిటల్స్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కామినేని హాస్పిటల్స్ గురుగ్రామ్ కు చెందిన ఆరోగ్య సంరక్షణ ఫైనాన్స్ ప్లాట్ ఫామ్ అయిన ఆఫర్డ్ ప్లాన్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు కామినేని హాస్పిటల్స్ (విజయవాడ) సీఓఓ డాక్టర్ నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ 'ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో కామినేని హాస్పిటల్స్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటోందన్నారు. మధుమేహం అనేది ఒక తీవ్రమైన అనారోగ్యం లాంటిదని, ఇతర తీవ్ర సమస్యలతో పాటుగా అంధత్వం, గుండె వ్యాధులు, కిడ్నీవ్యాధులకు కారణమయ్యే అవకాశం ఉందన్నారు. మధుమేహ నిర్వహణను మెరుగుపరిచేందుకు, సమస్యలను నివారించేందుకు, జీవన నాణ్యతను అధికం చేసేందుకు గాను మధుమేహ వ్యాధి సంరక్షణకు గల యాక్సెస్ స్థాయిలపై అవగాహన పెంచడం ముఖ్యమన్నారు. డయాబెటిక్ ఉచిత స్క్రీనింగ్ శిబిరం నవంబర్ 14న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించినట్లు తెలిపారు. దీంతో వైద్య సంరక్షణ అనేది ఇప్పుడు ఆయా కుటుంబాలకు మరింతగా అందుబాటులోకి వచ్చినట్లయిందన్నారు.

15 జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 15వ తేది బాపులపాడులోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3గంటలకు జిల్లా మహిళల, పురుషుల షూటింగ్ బాల్ జట్ల ఎంపిక చేయనున్నట్లు కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి రాజశేఖర్, విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ నకల్లతో ఎంపికలకు హాజరవ్వాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు విజయవాడలోని నున్న ఫిసికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో జరగబోయే 5వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. వివరాలకు బొల్లెద్దు భాగ్యరాజు 9110387970ను సంప్రదించాలని కోరారు.